TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు  తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 129   మంగళవారం 31-12-2024   పేజీలు :05   వేల :05/-



## హైదరాబాద్ వాసులకు గుడ్‌న్యూస్

# మెట్రో రైలు సమయ వేళల పొడిగింపు

**హైదరాబాద్ (మన వెలుగు) డిసెంబర్ 31 :** ఈ ఏడాదికి వీడ్కోలు పలికి కొత్త ఏడాదికి స్వాగతం పలుకనున్నారు ప్రజలు. డిసెంబర్ 31న వేడుకలలో ఎంజాయ్ చేయనున్నారు. ఇక హైదరాబాద్ వాసుల ఎంజాయ్‌మెంట్ అంతా ఇంతా కాదు. నగర వాసులు డిసెంబర్ 31న వేడుకల్లో మునిగి తేలనున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది.ఈ ఏడాది ముగియబోతోంది. కొత్త సంవత్సరానికి దేశ ప్రజలు స్వాగతం పలకనున్నారు. కొత్త ఏడాది ముగింపులో డిసెంబర్ 31న అందరు ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుతూ పార్టీలతో మునిగి తేలుతుంటారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. న్యూఇయర్ సందర్భంగా మెట్రో రైలు వేళలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. రేపు అర్ధరాత్రి 12: 30 గంటలకు వరకు మెట్రో సర్వీసులు కొనసాగనున్నాయి.కొత్త సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 31న వేడులకు జరుపుకొనే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా హైదరాబాద్ మెట్రో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా మరిన్ని మెట్రో రైళ్లను నడపున్నట్లు తెలిపింది. అర్ధరాత్రి వరకు వేడుకలు జరుపుకొని సురక్షితంగా ఇంటికి వెళ్లేందుకు ఈ సమయం వేళలు పొడిగించినట్లు తెలుస్తోంది.హైదరాబాద్ వాసులకు గుడ్‌న్యూస్....మెట్రో రైలు సమయ వేళల పొడిగింపు ఈ ఏడాదికి వీడ్కోలు పలికి కొత్త ఏడాదికి స్వాగతం పలుకనున్నారు ప్రజలు. డిసెంబర్ 31న వేడుకలలో ఎంజాయ్ చేయనున్నారు. ఇక హైదరాబాద్ వాసుల ఎంజాయ్‌మెంట్ అంతా ఇంతా కాదు. నగర వాసులు డిసెంబర్ 31న వేడుకల్లో మునిగి తేలనున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది.ఈ ఏడాది ముగియబోతోంది. కొత్త సంవత్సరానికి దేశ ప్రజలు స్వాగతం పలకనున్నారు. కొత్త ఏడాది ముగింపులో డిసెంబర్ 31న అందరు ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుతూ పార్టీలతో మునిగి తేలుతుంటారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. న్యూఇయర్ సందర్భంగా మెట్రో రైలు వేళలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. రేపు అర్ధరాత్రి 12: 30 గంటలకు వరకు మెట్రో సర్వీసులు కొనసాగనున్నాయి.కొత్త సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 31న వేడులకు జరుపుకొనే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా హైదరాబాద్ మెట్రో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా మరిన్ని మెట్రో రైళ్లను నడపున్నట్లు తెలిపింది. అర్ధరాత్రి వరకు వేడుకలు జరుపుకొని సురక్షితంగా ఇంటికి వెళ్లేందుకు ఈ సమయం వేళలు పొడిగించినట్లు తెలుస్తోంది.



## వైన్ షాపులో దొంగతనానికి వచ్చిన దొంగ

**మెదక్ (మన వెలుగు) డిసెంబర్ 31 :** లాగైనా దొంగతనం చేయాలి.. ఫుల్ డబ్బులు కొట్టేయాలి.. ఎవరికి కనిపించకుండా వెళ్లిపోవాలి ఇది అతను వేసుకున్న ప్లాన్.. వేసుకున్న ప్లాన్ ప్రకారమే దొంగతనానికి వెళ్ళాడు. కానీ అక్కడ ఉన్న కొన్ని ఐటమ్స్‌ని చూసి టెంప్ట్ అయ్యాడు. అంతే ప్లాన్ మొత్తం రివర్స్ అయ్యింది.. వివరాల్లోకి వెళ్తే...మద్యం షాపులోకి చోరీకి వచ్చిన ఒక దొంగ ఫుల్లుగా మద్యం తాగి అక్కడే నిద్రపోయి..దొరికిపోయిన ఘటన మెదక్ జిల్లా నార్సింగ్ మండలంలో చోటుచేసుకుంది. నార్సింగి మండల కేంద్రంలోని కనకదుర్గ వైన్స్ నిర్వాహకులు ఆదివారం రాత్రి పనిగంటలు అయిపోగానే%ొా% షాపుకు తాళం వేసి వెళ్లిపోయారు. తిరిగి సోమవారం ఉదయం వచ్చి షాప్ ఓపెన్ చేసి చూసేసరికి ఒక వ్యక్తి వైన్ షాప్‌లో బాగా మద్యం సేవించి పడుకొని ఉండడం సిబ్బంది గమనించారు. అతిగా మద్యం సేవించి స్పృహలేని స్థితిలో అక్కడ పడిపోయి ఉన్నాడు. వైన్ షాప్ పై రేకులు తొలగించి లోనికి చొరబడిన వ్యక్తి డబ్బులు, మద్యం బాటిల్స్ అన్ని ప్యాక్ చేసుకున్నాడు.. వెళ్లిపోయే టైంకి..అక్కడ ఉన్న మందు బాటిల్స్ చూసి టెంప్ట్ అయిపోయి.. బాటిల్ ఓపెన్ చేశాడు. అతిగా మద్యం సేవించడంతో.. మత్తు తలకెక్కి సొమ్మసిల్లిపోయాడు. అతడని అదుపులోకి తీసుకున్న సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.అయితే అతను షాప్ లోపలికి వచ్చిన వీడియోలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి .అయితే లోపలికి వచ్చాక సీసీ కెమెరాలను ధ్వసం చేసాడు దొంగ.. అన్ని బాగానే చేసాడు కానీ మందును చూసి టెంప్ట్ అయ్యి ఫుల్‌గా తాగి ఆగం అయిపోయాడు. ఇక బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలి

## సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (మన వెలుగు) డిసెంబర్ 31 :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలని తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. దేశాన్ని ప్రపంచంతో పోటీపడేలా చేసిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అంటూ కొనియాడారు సీఎం రేవంత్ రెడ్డి.. మాజీ ప్రధాని మన్మోహన్‌తో తెలంగాణకు ఉన్న బంధం ఎప్పటికీ మరిచిపోలేనిదన్నారు. ఆయన చేసిన సేవలు గుర్తుండేలా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు.భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘన నివాళులు అర్పించారు. ఈనెల 26న కన్నుమూసిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా సమావేశమైంది.ఈ సంద ర్భంగా ఆయన చేసిన సేవలను సభ గుర్తు చేసుకుంది. మన్మోహన్ తీసుకువచ్చిన కొన్ని చట్టాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడంతోపాటు.. నీతి, నిజాయితీ గల నాయకుడు అంటూ ప్రశసించింది.. తెలంగాణ అసెంబ్లీ ప్రతేక సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.. మాజీ ప్రధాని మన్మోహన్‌కు తెలంగాణ ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.. ఆయనకు సంతాపం తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్‌కు భారత రత్న ఇవ్వాలని తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు తెలపింది.ఈ సంరద్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని ప్రపంచంతో పోటీపడేలా చేసిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అంటూ కొనియాడారు సీఎం రేవంత్ రెడ్డి.. మాజీ ప్రధాని మన్మోహన్‌తో తెలంగాణకు ఉన్న బంధం ఎప్పటికీ మరిచిపోలేనిదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు గుర్తుండేలా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. సభ్యుల సూచన మేరకు అవసరమైతే మరో చోటకు మారుస్తామంటూ పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టం మన్మోహన్ సింగ్ ఘనత అని ప్రశంసించారు. అందరికి ఆధార్ మన్మోహన్ హయాంలోనే మొదలైందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ఆయన హయాంలో ఆమోదం పొందిందన్న సీఎం. తెలం గాణ ప్రజలు మన్మోహన్‌కు రుణపడి ఉంటారని అన్నారు.అందరికి ఆహార భద్రత చట్టం తీసుకువచ్చిన ఘనత మాజీ ప్రధాని మన్మోహన్‌కే దక్కుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం దేశంలో ఎంతో మార్పు తీసుకువచ్చిందన్న భట్టి.. కరోనా సమయంలో ఉపాధి హామీ గ్రామీణులను ఆదుకుందని అన్నారు. భూమి లేని వారికి అటవీ హక్కుల చట్టం భరోసానిచ్చిందని భట్టి విక్రమార్క తెలిపారు.తెలంగాణ అసెంబ్లీలో మన్మోహన్‌కు సంతాపం తెలుపుతూ సీఎం రేవంత్ ప్రవేశపెట్టిన తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు ప్రకటించింది. మన్మోహన్‌కు భారత రత్న ఇవ్వాలన్న తీర్మానానికి మద్దతు ఇస్తూనే ఢిల్లీలో పీవీ నరసింహా రావు మెమొరియల్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాలన్నారు కేటీఆర్. భారతరత్న పురస్కారానికి మన్మోహన్ పూర్తిగా అర్హులని.. నీతి, నిజాయితీ గల నాయకుడు మన్మోహన్‌సింగ్ అంటూ పేర్కొన్నారు. డా.మన్మోహన్ సింగ్ నిరాడంబర మనిషి అని.. మన్మోహన్ సింగ్ ప్రతిభను గుర్తించింది తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావే అంటూ పేర్కొన్నారు.

## జనవరి 1 నుంచి ఈ బ్యాంకు ఖాతాలు క్లోజ్




**హైదరాబాద్ (మన వెలుగు) డిసెంబర్ 31 :** నవరి 1 నుంచి దేశవ్యాప్తంగా లక్షలాది బ్యాంకు ఖాతాలు మూతపడే అవకాశం ఉంది. దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి, మోసాలను తగ్గించడానికి తరచుగా చర్యలు తీసుకుంటుంది. దీనికి సంబంధించి జనవరి 1 నుంచి మూడు రకాల బ్యాంకు ఖాతాలను మూసివేయాలని ఆర్బీఐ నిర్ణయించినట్లు వార్తలు వస్తున్నాయి. ఆర్థిక అవకతవకలను నిరోధించడానికి, ఆధునికీకరణ, డిజిటలైజేషన్‌ను ప్రోత్సహించడానికి ఈ చర్య తీసుకుంది.డోర్మాంట్ అకౌంట్లు, ఇన్ యాక్టివ్ ఖాతాలను మూసివేయాలని ఆర్బీఐ నిర్ణయించిన సంగతి తెలిసిందే. రెండేళ్ల కంటే ఎక్కువ లావాదేవీలు లేని బ్యాంకు ఖాతాలను డోర్మాంట్ ఖాతాలుగా గుర్తిస్తారు. అలాంటి ఖాతాలు హ్యాకర్లకు సులభంగా మారతాయి. అక్రమ నగదు బదిలీకి ఈ ఖాతాలను ఉపయోగించే అవకాశం ఉంది. ఇంకా, ఒక సంవత్సరం పాటు ఎలాంటి లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాలను ఇన్‌యాక్టివ్ ఖాతాలుగా గుర్తిస్తారు. వీటిని కూడా అక్రమ ఆర్థిక కార్యకలాపాలకు దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. అలాంటి బ్యాంకు ఖాతాలను జనవరి 1 నుంచి మూసివేయవచ్చు.మీరు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను తెరిచి ఉంటే, ఏదైనా ఒక ఖాతా నిష్క్రియంగా ఉండే అవకాశం ఉంది. అందుకే మీరు అవసరం లేని ఖాతాలను మూసివేయవచ్చు. లేదంటే మీ సాధారణ లావాదేవీల కోసం మీ ఖాతాలన్నింటినీ ఉపయోగించుకునేలా ప్లాన్ చేసుకోవడం మంచిది.నిర్దిష్ట వ్యవధిలోపు బ్యాంకు ఖాతాలో జీరో బ్యాలెన్స్ ఉంటే, అటువంటి ఖాతాలను కూడా మూసివేయాలని %=దీ×% నిర్ణయించింది. ప్రజలు తమ బ్యాంకు ఖాతాలను సద్వినియోగం చేసుకునేందుకు ఆర్థిక లావాదేవీలను సులభతరం చేసేందుకు ఆర్బీఐ ఈ చర్య తీసుకుంది. మీ ఖాతా చాలా కాలం పాటు నిష్క్రియంగా ఉంటే అంటే అకౌంట్ వినియోగంలో లేకుంటే దాన్ని యాక్టివేట్ చేయవచ్చు. అందుకు బ్యాంకుకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. మళ్లీ %ఖ్జ% పత్రాలను సమర్పించాలి.

# లుంగీతో ఉన్నోడే కదా అని తక్కువ అంచనా వేయకండి

**నంద్యాల (మన వెలుగు) డిసెంబర్ 31 :** అతడు ఒక భయంకరమైన నేరస్థుడు.. అతడిని పట్టుకోవడానికి ప్రయత్నించిన పోలీసులపై విచక్షణారహితంగా దాడి చేయడానికి కూడా వెనకాడడు, అతనిపై ఉమ్మడి గుంటూరు, కర్నూలు జిల్లాల్లో 16 కేసులు నమోదు అయ్యాయి. తొమ్మిదేళ్ళుగా పోలీసులకు దొరక్కుండా వరుసగా దారి దోపిడీలు, రేప్, దొంగతనాలు చేస్తూ పోలీసులకు సవాల్ విసురుతున్నాడు. ఇంత ట్రాక్ రికార్డు ఉన్న నేరస్థుడికి నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా నేతృత్వంలో ప్రత్యేక పోలీస్ బృందం నిందితుడు చెంచు దాసరి సుంకన్నను పోలీసులు అరెస్టు చేసి కటకటాలకు పంపారు. నంద్యాల జిల్లా గడివేముల మండలం కరిమద్దెల గ్రామానికి చెందిన చెంచు దాసరి సుంకున్న చిన్నప్పటి నుంచి చెడు వ్యసనాలకు బానిస అయ్యాడు. పలు ఊర్లు తిరుగుతూ జీవనం సాగిస్తున్నాడు. 39 సంవత్సరాల చెంచు దాసరి సుంకన్న పట్టణ శివారు ప్రాంతాల్లో రాత్రిపూట తిరిగే జంటలపై దాడి చేయడం వారి వద్ద ఉన్న బంగారం నగదు దోచుకోవడం మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం అతని నైజం.ఇప్పటి వరకు నంద్యాల తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలో 6 దాడి దోపిడి, దొంగతనాల కేసులు, బండి ఆత్మకూరు పోలీస్ స్టేషను పరిధిలో నాలుగు కేసులు, పాణ్యం స్టేషన్ పరిధిలో రెండు, మహానంది స్టేషన్ పరిధిలో ఒక కేసుతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మేడికొండ, ఎడ్లపాడు పోలీస్ స్డేషన్ పరిధిలో రేప్ కేసులలో ముద్దాయిగా ఉన్నాడు. ఈ 16 కేసుల్లో తొమ్మిదేళ్ళుగా ముద్దాయిగా ఉన్న చెంచు దాసరి సుంకన్న ఒక్క కేసులో కూడా పోలీసుల నోటీసులు కానీ కోర్టులో కానీ హాజరు కాకపోవడం విశేషం. ఇన్ని నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న ముద్దాయిని పట్టుకోవడానికి నంద్యాల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అదిరాజ్ సింగ్ ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా సీసీఎస్ సీఐ సురేష్, ఎస్ఐ గంగయ్య, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, యేసుదాసు, గంగారం, మద్దిలేటి, వెంకటేశ్వర్లు ఒక టీమ్‌గా ఏర్పడి కొన్ని నెలలుగా ముద్దాయి కోసం గాలించారు.చిట్టచివరికి నంద్యాల శివారులోని ఆటో నగర్ వద్ద ఉన్నట్లు గమనించి పోలీసులు పట్టుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ముద్దాయి సుంకన్న స్వామి నాయక్ అనే కానిస్టేబుల్‌పై దాడి చేయడానికి ప్రయత్నించాడని, కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలైనట్లు ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ముద్దాయిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.2.5 లక్షల విలువగల బంగారు ఆభరణాల స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్పీ అదిరాజ్ సింగ్ తెలిపారు. ముద్దాయిని పట్టుకోవడంలో కృషి చేసిన కాని స్డేబుల్స్ చంద్రశేఖర్, యేసుదాసు, గంగారం, వెంకటేశ్వర్లును ఎస్పీ నగదు పారితోషికాలు ఇచ్చి ప్రోత్సహించారు.




# డెన్నీ అలియాస్ బుడ్డి ప్రమాదం బారిన పడింది



**భద్రాద్రి కొత్తగూడెం (మన వెలుగు) డిసెంబర్ 31 :** జిల్లా మణుగూరులో నివాసముండే భద్రం %-% శారద దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తూ ఉంటారు. తమకు ఇద్దరు ఆడపిల్లలే పుట్టడంతో కొడుకు లేని లోటును తీర్చుకునేందుకు ఓ శునకాన్ని పెంచుకుంటున్నారు. ఆ శునకానికి డెన్ని అని నామకరణం కూడా చేశారు. డెన్నీని వారి ఇద్దరు కుమార్తెలు ముద్దుగా బుడ్డి అని పిలుచుకునేవారు. ఐదేళ్లుగా ఆ శునకాన్ని చంటి పాప వలె చూసుకుంటున్నారు. వారి కుమార్తెలు కూడా ఆ శునకాన్ని తమ తమ్ముడు వలె లాలిస్తూ ఉంటారు. దీంతో ఆ శునకానికి వారిపై ఎంతో ప్రేమ, వారికి కూడా ఆ శునకం అంటే ఎనలేని ఇష్టం ఏర్పడింది.ఈ క్రమంలోనే డెన్నీ అలియాస్ బుడ్డి ప్రమాదం బారిన పడింది. ఇంటి ముందు రహదారిపై ఉండగా ట్రాక్టర్ ఢీ కొనడంతో డెన్ని మృతి చెందింది. దీంతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. డెన్ని మృతిని తట్టుకోలేని భద్రం కుమార్తెలు నిన్నటి నుండి ఆహారం కూడా తినకుండా విలపించడం చూస్తే ఆ శునకం పట్ల వారికి ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు. సహజంగా మనుషులు మరణిస్తే సాంప్రదాయపద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తూ ఉంటారు. పెంపుడు కుక్క కూడా తమ కుటుంబ సభ్యుడుగా భావించిన భద్రం కుటుంబం ఆ శునకానికి సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. పాడే కట్టి పసుపు కుంకుమ జల్లి తమ పొలంలోనే ఖననం చేశారు. డేన్నీని ఎప్పుడు తాము జంతువులా భావించలేదని కొడుకు లాగా చూసుకున్నామని భద్రం కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. డెన్ని తమను విడిచిపోవడం తీరని శోకాన్ని మిగిల్చిందని కన్నీటి పర్యంతం అవుతున్నారు.

# కళ్లముందే లోయలోపడ్డ ట్రక్కు

**హిమాచల్ ప్రదేశ్ (మన వెలుగు) డిసెంబర్ 31 :** హిమాచల్ ప్రదేశ్‌లో ప్రస్తుతం చలి విపరీతంగా ఉంది. మనాలిలో అయితే భారీగా మంచు కురుస్తుండటంతో.. ఉష్ణోగ్రత మైనస్‌లోకి పడిపోయింది. మరోవైపు హిమపాతాన్ని ఆస్వాదించడానికి భారీ సంఖ్యలో పర్యాటకులు తరలివస్తున్నారు. హిమపాతం కారణంగా స్థానిక ప్రజలతో పాటు పర్యాటకులు కూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. కొన్ని గంటలపాటు మంచులో వాహనాలు నిలిచిపోయాయి. ప్రజల భద్రత కూడా ముప్పుగా మారింది. అలాంటి వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.వైరల్‌గా మారిన ఈ వీడియో మనాలిలో



భారీ హిమపాతంలో డ్రైవింగ్ ప్రమాదకరంగా మారింది. ఇక్కడ కూడా ఓ వాహనం ప్రమాదానికి గురైంది. అయితే డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించటంతో అతడు ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డాడు. మంచుతో నిండిపోయిన రహదారిపై ట్రక్కు జారిపోవటం వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. ట్రక్కు అదుపు తప్పి వెనుకకు జారడం ప్రారంభిస్తుంది. అయితే డ్రైవర్ వేగంగా స్పందించాడు. తృటిలో ప్రమాదం నుండి తప్పించుకుని ప్రాణాలను కాపాడుకున్నాడు.. లారీ అదుపు తప్పి వెనక్కు వెళ్లడం ప్రారంభించడంతో డ్రైవర్ అందులో నుంచి వేగంగా బయటకు దూకేశాడు. ఆ తర్వాత ట్రక్కు జారి కాలువలో పడిపోయింది. ఈ ఘటన మనాలిలోని సోలాంగ్ వ్యాలీలో చోటుచేసుకుంది. ఇది చూసి అక్కడున్న వారంతా భయాందోళనకు గురయ్యారు.


# 8 రోజులుగా బోరుబావిలోనే 3 ఏళ్ల చిన్నారి

**జైపూర్ (మన వెలుగు) డిసెంబర్ 30:** రాజస్థాన్‌లోని కోర్‌పుత్లీ జిల్లాలో డిసెంబర్ 23న బోరుబావిలో పడిన మూడేళ్ల చిన్నారి చేతనను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. గత 8 రోజులుగా మృత్యువుతో పోరాడుతుంది. 170 అడుగుల లోతులో పడిపోయిన చిన్నారిని బయటకు తీసుకువచ్చేందుకు చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్ 8వ రోజుకు చేరింది. చిన్నారిని చేరుకునేందుకు సమాంతరంగా సొరంగం తవ్వుతున్నారు. 40 గంటలుగా సొరంగం తవ్వుతుండగా వారికి పెద్ద బండ రాయి అడ్డు తగిలింది. సోమవారం మధ్యాహ్నానికి రాయిని తొలగించి చిన్నారిని చేరుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే చేతన పరిస్థితిపై పాలనా యంత్రాంగం ఏమీ చెప్పడం లేదు. రాజస్థాన్‌లో ఇది అత్యంత కష్టతరమైన ఆపరేషన్‌గా జిల్లా కలెక్టర్ కల్పనా అగర్వాల్ అభివర్ణించారు. అయితే నిర్లక్ష్యమే కారణమని చిన్నారి కుటుంబం ఆరోపించింది.బోరులో పడిపోయిన తమ బిడ్డకు ఆహారం, నీరు సరఫరా చేయడంలేదని, డిసెంబర్ 24 సాయంత్రం నుంచి చిన్నారిలో ఎలాంటి కదలికలు కనిపించడం లేదని తల్లిదండ్రులు రోధిస్తూ చెబుతున్నారు. అంతేకాకుండా అధికారులు కూడా ఆ తర్వాత నుంచి కుటుంబ సభ్యులకు విజువల్స్ చూపించడం మానేశారని చెబుతున్నారు. 170 అడుగుల దిగువ నుంచి 8 అడుగుల సొరంగం తయారు చేస్తున్నామని యోగేష్ కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు 5 అడుగుల సొరంగం తవ్వమని అధికారులు చెబుతున్నారు. నేటితో ఆపరేషన్ పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. ఖేత్రీ మైన్స్ నుంచి ఇంజనీర్లను పిలిపించామని, సొరంగం ఖచ్చితత్వాన్ని తనిఖీ చేశారని తెలిపారు.బాలిక తల్లి ధోలీ దేవి తన కుమార్తెను బయటకు తీసుకురావాలని రెస్క్యూ టీమ్ సిబ్బందిని నిరంతరం వేడుకుంటోంది. ఆమె ఏడుస్తున్న వీడియో శనివారం బయటకు వచ్చింది. అందులో ఆమె తన కూతురిని బయటకు తీసుకురావాలని అధికారులను చేతులు జోడించి వేడుకుంది. స్థానిక పోలీసులు, పరిపాలన సహాయంతో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు కొనసాగిస్తున్న రెస్క్యూ ఆపరేషన్ ఈ వీడియోలో కనిపించింది.



# డీజిల్ ట్యాంకర్‌ని ఢీ కొట్టిన సిమెంట్ లారీ

**కర్నూల్ (మన వెలుగు) డిసెంబర్ 31 :** జిల్లాలో బనగానపల్లె మండలం దద్దనాల ప్రాజెక్టు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దద్దనాల ప్రాజెక్టు మలుపు వద్ద డీజిల్ ట్యాంకర్ లారీని సిమెంట్ లారీ ఎదురెదురుగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు హుటాహుటిన 108 వాహనంలో బనగానపల్లె ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ముగ్గురిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యులు తరలించారు. డీజిల్ ట్యాంక్ నుంచి లీక్ అవుతున్న డీజిల్ కోసం ప్రజలు ఎగబడుతున్నారు. దీంతో బనగానపల్లె పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



# నవ వధువును అమ్మకానికి తీసుకెళ్లిన వరుడు

నవవధువును అమ్మడానికి బయలుదేరాడని ఒకరు. మరొకరు తగ్గింపు రేటు గురించి సమాచారం కావాలి అంటూ కామెంట్ చేశారు. మరో వ్యక్తి పూర్తి తగ్గింపును డిమాండ్ చేసి, సోదరా ఇది ఉచితంగా ఇచ్చిన కూడా ఖరీదైనదే అంటూ పేర్కొన్నారు. నిజంగా ఇది ఫన్నీ వీడియో అని స్పష్టమవుతోంది. రీల్స్ చేయడానికి ప్రజలు సోషల్ మీడియాలో ప్రతినిత్యం అనేక వైరల్ వీడియోలు కనిపిస్తాయి. వీటిలో పెళ్లికి సంబంధించిన వీడియోలు కూడా ఎక్కువగానే షేర్ అవుతుంటాయి. అయితే వీటిలో కొన్ని వీడియోలు చూసేందుకు చాలా ఫన్నీగా ఉంటే, మరికొన్ని షాకింగ్‌గా ఉంటాయి. మొత్తానికి సోషల్ మీడియాలో షేర్ చేసిన వీడియోలు వేగంగా వైరల్ అవుతుంటాయి. ఇప్పుడు కూడా అలాంటి ఒక ఫన్నీ వీడియో వెలుగులోకి వచ్చింది. ఇది మిమ్మల్ని నవ్విస్తుంది. ఈ వీడియోకి ఇప్పటి వరకు వేలల్లో వ్యూస్ వచ్చాయి.పెళ్లి విషయంలో అబ్బాయిలు, అమ్మాయిలు ఎంతో ఆసక్తిగా ఉంటారు.. వివాహంలోని ప్రతి ఘట్టాన్ని ఎంతో అద్భుతంగా జరిపించుకోవాలని ప్రయత్నిస్తుంటారు. ప్రస్తుత కాలంలో వివాహాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి కుటుంబం వారి కుమార్తె కోసం ఉత్తమ అబ్బాయి కోసం చూస్తుంది. కానీ, ప్రతిఒక్కరి జీవితంలో అన్ని ఆశలు నెరవేరవు. ఇక్కడ వైరల్ అవుతున్న వీడియోలో వరుడు చేసిన పని అందరినీ షాక్ అయ్యేలా చేసింది. కొత్తగా పెళ్లయిన వరుడు తన భార్యను అమ్మడానికి బయలుదేరాడు. అవును మీరు విన్నది నిజమే.. రిక్షా బండిపై నవ వధువును కూర్చొబెట్టుకుని అమ్మకానికి బయల్దేరాడు. ప్రస్తుతం ఈ వీడియో ఇంటర్‌నెట్‌లో తెగ హల్‌చల్ చేస్తోంది.



# ఒంటిపై నూలుపోగు లేకుండా లేడీస్ కంపార్ట్‌మెంట్‌లోకి

మహారాష్ట్ర రాజధాని ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ నుంచి బయల్దేరిన లోకల్ రైలు కళ్యాణ్ కు వెళ్తుంది. ఈ క్రమంలోనే రైలు ఘట్‌కోపర్ స్టేషన్‌లో ఆగగానే షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. సాయంత్రం 4.11 గంటలకు ఘాట్‌కోపర్ స్టేషన్‌లో రైలు ఆగినప్పుడు ఓ యువకుడు ఒంటిపై నూలుపోగు లేకుండా రైలెక్కాడు. నేరుగా లేడీస్ కంపార్టుమెంట్‌లోకే ప్రవేశించాడు. దాంతో ఒక్కసారిగా కలకలం మొదలైంది. అతడిని రైల్లోంచి దిగిపోవాలంటూ మహిళలంతా కేకలు వేశారు. కానీ, అతడు వినిపించుకోలేదు. రైల్లోంచి దిగేందుకు నిరాకరించాడు. దాంతో రైలు ఆపాలని మహిళలంతా గట్టిగా అరిచారు. మహిళల అరుపులు విని పక్క బోగీలో ఉన్న టీసీ అక్కడికి చేరుకున్నాడు. నగ్నంగా ఉన్న యువకుడిని కిందకు దిగమని హెచ్చరించాడు. అయినా అతడు నిరాకరించడంతో టీసీ అతడిని పక్క స్టేషన్‌లో బలవంతంగా కిందకు తోశాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



# పోలీసు నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు




ముధోల్ (మన వెలుగు) డిసెంబర్30 : ముధోల్ మండల కేంద్రంలోని పోలీసు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎసై సంజీవ్ కుమార్ అన్నారు డిసెంబర్ 31 సెలబ్రేషన్స్, నూతన సంవత్సర వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించ రాదని, మద్యం సేవించి వాహనాలు నడప వద్దని సూచించారు. తాగి వాహనాలు నడిపితే డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు చేసి వాహనాలు సీజ్ చేస్తామని చెప్పారు. చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. పోలీసు నిబంధనలు ఉల్లంఘి%శీ%చ రాదని ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించాలి

**- బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి**

**- పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**







**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 30 :** ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈరోజు వార్షిక తనిఖీ లో భాగంగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని సంఘటన స్థలానికి నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్‌ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ూ% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన పెంచాలన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ..., ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచిం చారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేసే విధంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం ను ఎస్పీ గారు ప్రారంభించారు,పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు కిరణ్ కుమార్, మన్మధరావు, గీత, మల్లేశం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్స్‌ఆర్గనైజేషన్ అధ్యక్ష ఎన్నికల్లో సత్తా చాటిన విశ్వనాథుల శ్రీనివాస్



**కోరుట్ల (మన వెలుగు) డిసెంబర్ 30 :** కోరుట్ల పట్టణం సాయిరాంపురం కాలనీలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్ అండ్ ఆర్గనైజేషన్ ఎన్నికల్లో విశ్వనాథుల శ్రీనివాస్ ఘన విజయం సాధించారు. మొత్తం ఓట్లు 181 పోలవగా, విశ్వనాధుల శ్రీనివాస్ కు 93 రాగ, ఉప్పులూటి రాఘవులుకు 87 వచ్చాయి, ఆరు ఓట్ల తేడాతో శ్రీనివాస్ విజయం సాధించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ,తనను నమ్మి గెలిపించినప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ,సంఘ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలోవిశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, మండలోజి పవన్ కుమార్,ఉపాధ్యక్షులు కత్తిరాజ్ శంకర్, ఇంద్రాల మల్లేశం,గోగులకొండ జగదీష్, వనతడుపుల రమణ, ఎదురు గట్ల కృష్ణ చారి కత్తి రాజ్ శ్రీనివాస్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 30 :** కలెక్టరేట్ లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జిల్లా అధికారులకు ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను సమర్పించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయం, భూ సమస్యలు, రైతు రుణమాఫీ, పింఛన్లు, ధరణి, రెండు పడక గదుల ఇండ్లు వంటి అంశాలు ప్రధానంగా ప్రస్తావించబడ్డాయి.ప్రజావాణి అనంతరం, అదనపు కలెక్టర్ అధికారులకు దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. ఆయా శాఖల విభాగాల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సత్వర పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. దీనితో పాటు, పరిష్కరించిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలు రిమార్కుల విభాగంలో చేర్చాలని, పరిష్కారం చేసిన తర్వాత దరఖాస్తుదారులకు సమాచారం అందజేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుబీర్ మార్కెట్ కమిటీ దళిత చైర్మన్ పదవి వెంబడే భర్తీ చేయాలి




**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 30 :** కుబీర్ కేంద్రంలోని కుబీర్ మార్కెట్ యార్డ్ ముందు. దళితులకు వచ్చినటువంటి రిజర్వేషన్ ప్రకారం మార్కెట్ కమిటీ చైర్మన్ ను ప్రభుత్వాలు భర్తీ చేయలేకపోతున్నాయి. అందుగాను ఈరోజు కుబీర్ మార్కెట్ యార్డ్ గేట్ ముందర దళిత సంఘాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో. ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకటించే వరకు. అమర నిరాహార దీక్షకు దిగడం జరిగింది. వెంబడి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ప్రకటించకపోతే పెద్ద ఎత్తున రాస్తారోకోలు ధర్నాలు నిర్వహించి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని కొత్తూరు శంకర్ పిలుపు ఇవ్వడం జరిగింది. బోయిడి విట్టల్ గారు మాట్లాడుతూ మొట్టమొదటి చైర్మన్ గా నాకు ఇక్కడ నిర్మించినందుకు. నేను మార్కెట్ కమిటీ చైర్మన్ కావడం జరిగింది కానీ దళితులకు వచ్చినందుకు ఈ ప్రభుత్వాలు చైర్మన్ ను ప్రకటించకపోవడం సిగ్గుచేటు అని అనడం జరిగింది. బిజెపి మండల అధ్యక్షుడు ఏషాల దత్తు మాట్లాడుతూ దళితులకు న్యాయపరంగా రావాల్సినటువంటి మార్కెట్ కమిటీ చైర్మన్ ను అడ్డుకోవడం స్థానిక నాయకులకు సిగ్గుచేటు అని మార్కెట్ కమిటీ చైర్మన్ వెంబడి ప్రకటించక పోతే బిజెపి పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని. తెలపడం జరిగింది కుప్టి వర్ని సర్పంచ్ గాడేకర్ రమేష్ మాట్లాడుతూ మండల మరియు స్థానికంగా ఉన్న నాయకుల వల్లనే ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వలేకపోతున్నారు. మా తాత ముత్తాతలు బిచ్చం అడుక్కున్నారు. మేము చదువుకొని బిచ్చం అడగాల్సిన పరిస్థితి వస్తుంది అనడం జరిగింది. టిఆర్ఎస్. నిర్మల్ జిల్లా అధ్యక్షులు పెంట వారి దశరథ్ మాట్లాడుతూ. వెంబడే మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకటించకపోతే అమర నిరాదీక్ష చేస్తున్న శంకర్. సాధించేవరకు ఈ పోరాటం కొనసాగిస్తాడు అనడం జరిగింది. సోషల్ జస్టిస్ ఫర్ ఉమెన్ రైట్స్. సాప పండరి , మాట్లాడుతూ దళితులకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇచ్చే వరకు వీళ్ళ పక్షాన మేము కూడా పోరాడతామని సంఘీభావనం తెలపడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా కుబీర్ మాజీ సర్పంచ్ బాబు . అన్నబావుసాటే తనూర్ మండల అధ్యక్షుడు సూరేష్ వాడ్ సాహేబ్ రావు అదేవిధంగా. అన్నబహు సాటే కుబీర్ మండల అధ్యక్షుడు జీవన్. టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ కుబీర్ మండల అధ్యక్షుడు నాగేష్. పార్టీ మాజీ ఎంపీటీసీ కానోబా.గులాబ్ నాయక్ .తదితర నాయకులు పాల్గొనడం జరిగింది

# మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెల వేతనాలు పెంచాలి




**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 30 :** మధ్యాహ్న భోజన పథకం కార్మికులు గత 10 రోజుల నుండి సమ్మె చేసి సోమవారం కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించి జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సంధర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెనసురేష్, మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల గత ఆరు నుంచి ఆరునెల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, ఈనెల బిల్లులు వెంటనే మంజూరు చేయాలని,కోడి గ్రుడ్ల బిల్లులు నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని వేతనాలు కూడ కేంద్రం చెల్లించే వాటా ఒకసారి రాష్ట్ర వాటా ఒకసారి చెల్లింపులు చెయ్యకుండా ఓకే సారి పూర్తి వేతనం చెల్లించేలా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాపితంగా జరుగుతుందని. అదేవిధంగా ఈ జిల్లాలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులను గుర్తించి మెనూ చార్జీలు ఒక్కొక్క విద్యార్థికి కనీసం రూ. 20 ఇవ్వాలని కోడిగుడ్లకు అధనంగా బడ్జెట్ను కేటాయించాలని. వయస్సుపై బడి రిటైర్డ్ అవుతున్న కార్మికులందరికి 3 లక్షలు రిటైర్మెంట్ బెన్ఫిట్ ఇవ్వాలని. కనీస వేతనం 26000 లు చెల్లించాలని.పథకం ప్రైవేటీకరణ ఆపాలని గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని. సి.ఎం. ఎన్నికల మెనిఫెస్టోలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రకటించిన 10 వేల వేతనం వెంటనే చెల్లించాలని. ఇతర సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఎన్నికల సమయంలో తమ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన నెలకు 10 వేల రూ వేతనం పెంచుతూ జీవో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా అధ్యక్షులు భారత్ బాయ్,జిల్లా ప్రధాన కార్యదర్శి, రాధా, ఉపాధ్యక్షులు,లక్ష్మీ గంగాధర్ సహాయ కార్యదర్శి విజయ,శంకరమ్మ, సతవ్వ,భాను, రాజమణి, మంగ, మండల సహాయ కార్యదర్శులు పద్మ,లింగవ్వ, మంజుల, దాంబాయ్, తదితరులు పాల్గొన్నారు

# రౌడీ షీటర్లకి ఏసీపీ కౌన్సెలింగ్




**కూకట్పల్లి (మన వెలుగు) డిసెంబర్ 30 :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు సోమవారం బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు కౌన్సెలింగ్ ఇచ్చారు. రానున్న నూతన సంవత్సర వేడుకల దృష్టిలో ఉంచుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ఉన్న 12 మంది రౌడీషీటర్లకు.. సస్పెక్ట్ షీటర్లకు ఈ రోజు బాలానగర్ ఏసీపీ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీరిపై పోలీసు నిఘా కూడా ఉందని పేర్కొన్నారు. వచ్చే నూతన సంవత్సర వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అంతేకాక జైలుకు తరలిస్తామని హెచ్చరిం చారు.గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కలిగి ఉండే వారిపై షీట్ ఏతివేస్తామని ఆఫర్ ఇచ్చారు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారండని రౌడీ షీటర్లకు ఏసీపీ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఐ సుభాష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసులో నింధితుడికి జీవిత ఖైదు

**ఇబ్రహీంపట్నం (మన వెలుగు) డిసెంబర్ 30 : ఇబ్రహీంపట్నం** పోలీస్ స్టేషన్ పరిధిలోని బార్లపాటి రాజేశ్వర్ అదే గ్రామానికి చెందిన బెల్లాల పల్లె పోశెట్టీ కి మధ్యలో పాత కక్షలు ఉండేవి . విటిని మనుసులో పెట్టుకొని బార్లపాటి రాజేశ్వర్ ను ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో నిందితుడు ఆయన పల్లె పోశెట్టీ ఒంటరిగా ఉన్న బార్లపాటి రాజేశ్వర్ ను గమనించిన తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా పొడవుగా తీవ్ర గాయాలైన బార్లపాటి రాజేశ్వర్ మెట్పల్లి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోవడం జరిగింది. మృతుని బార్య పద్మ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిదితుడు అయన బెల్లాల పల్లె పోశెట్టీ ని కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్ ను విచారించిన న్యాయమూర్తి శ్రీమతి నీలమ జిల్లా జడ్జి గారు నిదితుని కు జీవిత ఖైదు పాటు 5000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ కేస్ లో పీపీ గా మల్లికార్జున్ గారు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్పెక్టర్ శ్రీను ,ఎస్.ఐ వెంకట్ రావు మరియు కోర్టు కానిస్టేబుల్ రంజిత్, లైజనింగ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ నిందితునికి శిక్ష పడడం లో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితులకు శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా నిర్వహించుకుందాం


**- మెట్ పల్లి డిఎస్పీ రాములు**



**మెట్ పల్లి (మన వెలుగు) డిసెంబర్ 30 :** మెట్పల్లి సబ్ డివిజన్ పరిదిలో గల ప్రజలందరు సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని డిఎస్పీ రాములు ప్రజలకు సూచించారు.సోమవారం మెట్పల్లి సబ్ డివిజన్ ఆపిసులో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డిఎస్పీ మెట్పల్లి నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవర ణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగు తుందని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మెట్పల్లి, కోరుట్ల, ఇబ్రహింపట్నం, మల్లాపూర్ మేడిపల్లి,కథలపూర్ మండలా ల పరదిలోని పోలీస్ యంత్రాంగం ప్రత్యేక బృందాలతో పటిష్ట బందోబస్త్ మధ్య ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిం చడం జరుగుతుంది.పోలీసుల అధ్వర్యంలో పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీసుల సూచనలు నిబంధనలు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12 గంటల వరకు పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే చట్టప్ర కారం చర్యలు తీసుకుంటాం రోడ్లపై గుంపులుగా రావద్దు, రోడ్లపైన కేక్ కటింగ్ చేయవద్దు. ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా నినాదాలు ఇవ్వకూడదు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం.ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం, న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం. రౌడి షిటర్లు, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగినాది. ఐ ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి.పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని డిఎస్పీ మెట్పల్లి ప్రజలకు సూచించారు.

# కార్మికునికి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) డిసెంబర్ 30 :** కూకట్పల్లి నియోజకవర్గం లోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "రంకో మెటల్స్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో విశ్వకర్మ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కోని అనువార్య కారణాలవల్ల, కంపెనీ యజమాన్యం కార్మికుడు విశ్వకర్మ నీ తీసివేయడం జరిగింది... విశ్వకర్మ అనే కార్మికుడి కి గ్రాడ్యుయేట్ డబ్బులు 46, వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి విసుగు చెందిన కార్మికుడు తమకు తెలిసిన కార్మిక మిత్రుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడు విశ్వకర్మ కి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు 46,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు విశ్వకర్మ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని. తెలిపారు.. ఈ కార్యక్రమంలో అనిల్,సుదర్శన్,జగన్, కిరణ్,తదితరులు పాల్గొన్నారు..




# ఇరుముళ్లతో శబరికి బయల్దేరిన అయ్యప్ప స్వాములు

**ముధోల్ (మనవెలుగు) డిసెంబర్ 30 :** ముధోల్ మండలంలోని బోరేగాం గ్రామం నుండి నలభై ఒక్క రోజుల పాటు కఠిన నియమాలతో అయ్యప్ప దీక్షను పూర్తి చేసిన అయ్యప్ప స్వాములు శబరి యాత్రకు బయల్దేరారు. సోమవారం అంజన్న స్వామి దేవాలయం నుంచి తరలివెళ్లారు. గురుస్వాములు ధర్మరాజు సన్నిధానం గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాల దీక్ష పూర్తి చేసిన 5గురు స్వాములు శబరి యాత్రకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా అంజన్న స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామికి ఇష్టమైన ఇరుముళ్లను కట్టుకున్నారు. అంతకు ముందు ఆలయంలో వెలసిన అంజన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆలయం మార్మోగింది. శబరికి బయల్దేరిన స్వాములను కుటుంబ సభ్యులు, భక్తులు పాదాభివందనం చేసి మొక్కులు తీర్చుకున్నారు. అయ్యప్ప స్వాములు తలపై ఇరుముళ్లను పెట్టుకుని మణికంఠ నామస్మరణతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు సాయి కృష్ణ, రాజేశ్వర్, బాలగారి శంకర్ (పేరు స్వామి), కల్లెడ సాయి (కన్నె స్వామి), స్వాములు, తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వభూమి అని తెలిసికూడా కబ్జాను అరికట్టకపోవడం దారుణం

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) డిసెంబర్ 30 :** కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం జోన్ జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప షాపింగ్ కాంప్లెక్స్ కోసం ప్రస్తుతం రేషన్ షాప్ వద్ద స్థలం కేటాయిస్తే అది నేడు అధికారులకు తెలిసి కూడా కబ్జా చేస్తుంటే అధికారులు కబ్జాను అరికట్టకుండా పైకి కబ్జాదారులకు పట్టా ఉంది కాబట్టి కట్టుకుంటున్నారు అని సమాధానం ఇవ్వడం దారుణమని అన్నారు.అధికారులు అది వాస్తవంగా ప్రభుత్వస్థలమే కాని సదరు కబ్జాదారులు జి ఓ58 ప్రకారం వారికి 348/1 సర్వే నంబర్లో వారికి పట్టా ఉందని కాబట్టి వాళ్లు కట్టుకుంటున్నారని అనడం కబ్జాలను నివారించకుండా కబ్జాదారులకు పరోక్షంగా మద్దతు ఇవ్వడమేనని అలా అంటే పట్టాలు ఉండి స్థలం లేని ప్రజలు చాలామంది ఉన్నారని వాళ్లు కూడా అలాగే కబ్జాచేసుకుంటే ఊరుకుంటారా అని ప్రశ్నించడం జరిగింది. అసలు ముందుగా అక్కడ ఒక రూమ్ మాత్రమే ఉందని నేడు మొత్తం స్థలం మాదే అంటూ కబ్జాకు పాల్పడుతున్నారని అన్నారు. ఇదే స్థలం పై గత నెలలో ఆర్ ఐ గారు ఆ స్థలం లో నిర్మాణాలను అడ్డుకొని ,మళ్ళీ నేడు అడ్డుకోకపోవడం దారుణమని అన్నారు. కనీసం ఆ పట్టా నిజమైనదా కాదా అనేది కూడా తెలుసుకోకుండా కబ్జాదారులకు సహకరించడం పై పెచ్చు మునిసిపల్ అధికారులు పెర్మిషన్ ఇచ్చారు అని అనడం అందరు అధికారులు కబ్జాలకు ప్రోత్సాహిస్తుందనే అభిప్రాయం ప్రజలో ఉందని ఆ అభిప్రాయం పోవాలంటే ముందుగా ఆ పట్టా అసలుదా కాదా అనేది తేల్చేంతవరకు కట్టడాన్ని ఆపివెయ్యాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో వచ్చే ప్రజావాణిలో కలెక్టరకు,హైడ్రా కమీషనర్ కు పిర్యాదుచేస్తామని అక్కడ ప్రజలకు ఉపయోగపడేవిదంగా ఉండేలా ఏర్పాటు కావడానికి పోరాటం చేస్తామని హెచ్చరించారు.



# మల్లారెడ్డి అక్రమాలపై బీజేపీ నాయకులు పిర్యాదు

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) డిసెంబర్ 30 :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, సూరారం గ్రామంలో సర్వేనెంబర్ 166,167 లో ఎకరం 10 గుంటలు ప్రభుత్వ భూమి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కి చెందిన సి ఆమ్ ఆర్ స్కూల్ /బిల్డింగులు ఆక్రమించుకొని ఆక్రమణ నిర్మాణం/అక్రమ వినియోగంపై 2017 లోనే రెవెన్యూ అధికారులు బోర్డు నాటడమే కాకుండా ఆక్రమించుకుంటే చర్యలు తీసుకుంటామని నోటీసులు ఇచ్చిన బోర్డు తీసేసి దర్జాగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని వాడకంపై డిసెంబర్ 24-2024 డిప్యూటీ ఎమ్మార్వో మరియు ఆర్డీవోకి బిజెపి నాయకులు ఆకుల సతీష్ ,నల్ల జై శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయగా ఈరోజు కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములు గుర్తించి బోర్డు నాటడం కాకుండా, అతి త్వరలోనే సర్వే చేసి సరిహద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేసి రక్షిస్తామని పేర్కొన్నారు. సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీలో నగనాసి మాటలు చెప్పే మాజీ మంత్రి మల్లారెడ్డి ఇప్పుడు తన స్కూల్లో ప్రభుత్వ భూమి ఆక్రమణ పై సమాధానం చెప్పాలని డిమాండ్ చేయడమే కాకుండా ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకున్నా హైడ్రా మరియు రెవెన్యూ అధికారులకు ధన్యవాదాలు చెప్పారు.





# ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 30 :** ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైనప్పటికీ వారి వివరాలు ఆన్‌లైన్‌లో లభ్యమవకపోతే, దరఖాస్తుదారులు ఆఫ్‌లైన్ విధానంలో తమ వివరాలను సమర్పించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ మరియు ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి ఫైజాన్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు ప్రక్రియ వివరాలు...గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసినప్పటికీ, వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాని వారు తెల్లకాగితంపై దరఖాస్తు రాసి, అందించిన రశీదు జిరాక్స్ కాపీని జతచేసి సమర్పించవ చ్చని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయాలలో, పట్టణ ప్రాంత ప్రజలు మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించవచ్చని వివరిం చారు.సర్వే ప్రక్రియకు పరిగణన..ఈ దరఖాస్తులను పరిశీలించి, తదుపరి ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొరకు పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.



# నేడు ఆకాశంలో బ్లాక్ మూన్

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 30 :** సంవత్సరం ముగియడానికి ఇంకా ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉంది, కానీ ఈ రాత్రి ఆకాశంలో అరుదైన బ్లాక్ మూన్ సంభవిస్తుంది. ప్రతి సంవత్సరం, ప్రజలు నీలి చంద్రుడు, పౌర్ణమి, సూపర్ మూన్, సూర్యగ్రహణం, ఉల్కలు మరియు ఇతర అద్భుతాలను చూస్తారు. కానీ, ఈ రాత్రి అనేక ప్రత్యేకతలతో కూడిన ఖగోళ ఘట్టం జరగనుంది.డిసెంబర్ 30న సోమవతి అమావాస్య రాత్రి ఉంటుంది, ఇది ఈ నెలలో రెండవ అమావాస్య. ప్రపంచం ఇప్పటికే డిసెంబర్ 15న చల్లని చంద్రుడిని చూసింది. ఈ రాత్రి నల్లని చంద్రుడు ఉదయించినప్పుడు, ఆకాశం పూర్తిగా నల్లగా మారుతుంది.ఈ అరుదైన సంఘటనను ఖగోళ శాస్త్ర ప్రియులు చాలా ప్రత్యేకంగా భావిస్తారు. బ్లాక్ మూన్ అంటే చంద్రుడి రంగు నల్లగా మారడం కాదు, ఒక నెలలో రెండవ అమావాస్య ఏర్పడినప్పుడు ఆకాశంలో ఈ సంఘటన కనిపిస్తుంది. ఇది బ్లూ మూన్‌తో పోల్చినట్లుగా ఒక అరుదైన ఖగోళ దృగ్విషయం.ఈ రాత్రి, తక్కువ కాంతి కారణంగా, నక్షత్రాలు మరియు గ్రహాలను వీక్షించడం మరింత అద్భుతంగా మారుతుంది. ఖగోళ శాస్త్ర ప్రియులు ఈ సంభవాన్ని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్30 :** భైంసా పట్టణంలోని బుద్ధ విహార్ లో ప్రవేశ పరీక్షలకు సిద్ధం అవుతున్న దాదాపు 200 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను టీం భైంసా డివిజన్ తరఫున ప్రముఖ బౌద్ధ గురువు నాగవంశ్ అమరావతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే చదువుపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యతోనే సర్వతోముఖ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. విద్యార్థులకు టీం భైంసా డివిజన్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్ జాడే, కన్వీనర్ ధర్మాజీ చందనే, ఉపాధ్యక్షులు ధర్మరాజు దగ్డే, అనురత్ గర్కె, సూర్య దాస్ మాహడే, గౌరవ అధ్యక్షులు రాజారాం దాసరి, బుద్ధ విహార్ కమిటీ సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## సంతోషాల నడుమ నూతన
# సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**- జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల**



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 30 :** జిల్లా వ్యాప్తంగా పట్టణములో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని, నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలని, అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డిజే లు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

పోలీసుల సూచనలు నిబంధనలు..

డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. డిసెంబర్ 31వ తేదీన నిర్మల్ జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం, నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే డీజే లు సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా నిలక్ష్యంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. లి ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టినా లేదా వారితో అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి కారకులపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా మరియు భైంసా పట్టణ ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు.

# మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం ఆత్మహత్యలను అరికడదాం




**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 30 :** తానూర్ మండలం ఎల్వి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ యువత మత్తు పానీయాలకు బానిసలు అవుతున్నారని తల్లిదండ్రుల కలలను కన్నీటి పాలు చేస్తున్నారని అన్నారు. సిగరెట్, గంజాయి, గుట్కా, తంబాకు, వైన్, కొకైన్, వైట్నర్ వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. "ఆరోగ్యమే మహాభాగ్యమని" విద్యార్థులు లేనిపోని వ్యసనాలకు ఆసక్తి చూపి ఆత్మహత్యలకు కారకులవుతూ తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్నరని కావున విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను చేరుకొని, తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని పేర్కొన్నారు. శ్రద్ధగా చదువుకొని ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని, సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని తెలియజేశారు. ముధోల్ తాలూకా వైస్ చైర్మన్ పిల్లలను ఉద్దేశించి మ్యాజిక్ అండ్ మ్యూజిక్ రూపంలో ఏది చెడు, ఏది మంచి అనే ఆలోచించుకునే విధంగా కళా ప్రదర్శన ఇచ్చారు. భైంసా మండల వర్కింగ్ కమిటీ చైర్మన్ భామిని మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని, కష్టంతో కాకుండా-ఇష్టంగా చదవాలని, ప్రతిభ అనేది అందరిలో ఉంటుందని సాధన చేస్తే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాలపై-వ్యాసరచన పోటీలు నిర్వహించగా ప్రథమ బహుమతి సి.హెచ్ నందిని 9వ తరగతి, ద్వితీయ బహుమతి ఎస్ అఖిల పదవ తరగతి, తృతీయ బహుమతి బి సంధ్యారాణి పదవ తరగతి బహుమతులు అందజేయడమే కాకుండా వ్యాసరచన పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఇటీవల భారత సేవ పురస్కార్ అవార్డు అందుకున్న డాక్టర్ సాప పండరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందము శాలువాతో సన్మానించారు. అదే విధంగా ముధోల్ తాలూకా వైస్ చైర్మన్ పెంటాజి, భైంసా మండల వర్కింగ్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాశెట్టి నరేందర్, పడకంటి మాధవరావు, దేశ్పాండే సుదర్శన్, రజినీకాంత్, రవీందర్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 30 :** ముధోల్ మండలంలోని తరోడా గ్రామానికి చెందిన బింగివార్ శేఖర్ నానమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చేందింది. సోమవారం సాయంత్రం బాధిత కుటుంబానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రావు పటేల్ పరామర్శించి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించారు. అయన వెంట మాజీ ఎంపీపీ సుభాష్ జాదవ్, శిలారం హన్మాండ్లు, సేపురే పోతన్న, భూషి మహేష్, సల్మాన్ ఖాన్, కొప్పుల మోహన్, తదితరులు ఉన్నారు.

# ఇంద్రమ్మ సర్వేకు ప్రజలు అందుబాటులో ఉండాలి



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 30 :**కేంద్రమైన ముధోల్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు పూర్తి వివరాలు ఇచ్చేందుకు ప్రజలు అందుబాటులో ఉండాలని గ్రామపంచాయతీ ఈవో ప్రసాద్ గౌడ్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని అన్ని కాలనీలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందన్నారు. అయితే కొంతమంది ఇళ్లకు తాళాలు వేసి వేరే ప్రాంతాలకు వెళ్లడంతో వివరాలు సేకరించడం కష్టంగా ఉందన్నారు. డిసెంబర్ 31 తుది గడువని, ప్రజలు అందుబాటులో ఉండే వివరాలు ఇవ్వాలని ఈవో కోరారు.

# బాసర్ ప్రవేట్ లాడ్జి యజమానులపై కేసు నమోదు




**ముధోల్ (మనవెలుగు) డిసెంబర్ 30 :** బాసరలోని ఓ ప్రైవేట్ లాడ్జ్ యజమాని తో పాటు ప్రైవేట్ లాడ్జ్ లీజు తీసుకున్నా యజమానిపై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు భైంసా ఎస్పీ అవినాష్ కుమార్, సిఐ మల్లేష్, బాసర ఎస్ ఐ నాగేష్, తెలిపారు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు లాడ్జ్ కి వచ్చే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, అద్దెకు ఇచ్చే సమయంలో వారి ఆధర్ ఐడి నెంబర్ తో పాటు కుటుంబ సభ్యులు వివరాలు నమోదు చేయాలన్నారు

## నందేద్దులకు వినతి పత్రం
# అందజేసిన మధ్యాహ్న భోజన కార్మికులు



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 30 :** తానూర్ మండల కేంద్రములోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వినూత్నంగా నందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు భారత్ బాయి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల నెలల తరబడి పెండింగ్ లో ఉన్న బిల్లుల కారణంగా తీవ్ర ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వీలైనంత త్వరగా గౌరవ వేతనాలు, గుడ్ల బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల హామీ ప్రకారం గౌరవ వేతనాన్ని రూ,10వెలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని, లేకపోతే నిరసనలు మరింత తీవ్రతరమవుతాయని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం కార్మికుల సంఘం ఉపాధ్యక్షుడు కె.గంగాధర్, వివిధ గ్రామాలకు చెందిన మధ్యాహ్న భోజనం కార్మికులు, మహిళలు, తదితరులు పాల్గోన్నారు.

# ఇంద్రమ్మ సర్వేను పకడ్బందీగా చేపట్టండి



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 30 :** రాష్ట్ర ప్రభుత్వం పక్క గృహాలు లేని నిరుపేదల కొరకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంద్రమ్మ పథకం కోసం నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా చేపట్టాలని హౌసింగ్ ఎండి అధికారులను ఆదేశించారు. సోమవారం ఎంపీడీవోలకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండల కేంద్రమైన ముధోల్ లోని పరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ లో ఎంపీడీవో శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంద్రమ్మ సర్వే సందర్భంగా తలెత్తుతున్న సమస్యలను అధికారులు ఎండి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా సర్వర్ ప్రాబ్లంతో సర్వే లో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఉన్నత అధికారులు నిర్దేశించిన గడువులోగా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించడంతో యుద్ధ ప్రాతిపదికన సర్వేను చేపట్టామని తెలిపారు. ఆయిన గడువులోగా సర్వే పూర్తి కావడం సాధ్యం కాకపోవచ్చు అని హౌసింగ్ ఎండి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సర్వే సందర్భంగా తలెత్తున సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. లబ్ధిదారుల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని పేర్కొన్నారు. నమోదులో సమస్యలు తలెత్తితే సంబంధిత అధికారులు దృష్టికి సిబ్బంది తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంద్రమ్మ పథకం లబ్ధిదారుల ఎంపిక వివరాల నమోదులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా మండల అధికారులు ఎప్పటికప్పుడు శ్వేత స్థాయిలో పరిశీలించాలన్నారు. అధికారులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు.

# జంగుబాయి ఉత్సవాలను విజయవంతం చేయండి

**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 30 :** ఆదివాసీల ఆరాధ్య దైవం రాయితాడ్ జంగుబాయి ఉత్సవాలను,విజయవంతం చేయాలని,రాష్ట్ర పంచాయతీరాజ్,శిశు సంక్షేమ శాఖ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క,ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.సోమవారం హైదరాబాద్ ప్రజా భవన్లో జంగు బాయి దేవస్థానం నిర్వహణ కమిటీ సభ్యులు, ఆదివాసీ సంఘాల నాయకులతో కలసి ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.పుష్యమాసాన్ని పురస్కరించుకొని ఆదివాసీలు ఎంతో భక్తి శ్రద్దలతో, నియమ నిష్ఠలతో పవిత్రతో రాయితాడ్ జంగుబాయి ను ప్రతి ఏడాది దర్శించుకుంటారని తెలిపారు.జనవరి 2 తేదీన కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేరామేరీ మండలం కోటపరండోలి గ్రామంలో జంగుబాయి ఉత్సవాలు ప్రారంభమవుతాయని,ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జంగుబాయి దేవస్థానం చైర్మన్ శ్యాంరావు, గౌరవ అధ్యక్షుడు కొడప జాకు,సలహాదారులు మరప బాజీరావ్, సమన్వయకర్తలు తుమ్రం ప్రభ, వెట్టి భూమేష్,దొడంద మాజీ సర్పంచ్ తుమ్రం నాగు, రామారావ్ కటోద, తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు కొడప నగేష్, పుర్క బాపురావ్, మల్కు పటేల్, ఆదివాసీ పెద్దలు, ఆదివాసీ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

